శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రహదారి భద్రతా మాసోత్సవాలు



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి22,ప్రభాతవార్త** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ ఉత్తీర్ణత పరీక్షకై హాజరైన అభ్యర్ధులతో రహదారి భద్రత అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి బాలమురలీకృష్ణ,సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు,రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదభరితమని తెలిపారు.ఐఎస్ఐ మార్కు కలిగిన నాణ్యమైన హెల్మెట్లు మాత్రమే ధరించాలిన లేదంటే ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండవచ్చునని ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ అన్నారు.డ్రైవింగ్ కూడా తమ సామాజిక బాధ్యతగా గుర్తెరిగి చేయాలన్నారు. కారు నడిపే డ్రైవరు ముందు సీట్లో ప్రమాణికుడు విధిగా సీటుబెల్ట్ ధరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## 28న కోవూరుకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు రాక



**కొడవలూరు జనవరి 22 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ చేపట్టిన రా.. కదిలిరా.. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు రానున్నారు అని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యకులు అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ మరియు కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలతో కలసి కొడవలూరు మండలం, యల్లాయపాలెం పంచాయితీ పరిధిలోని ఎన్టీఆర్ వద్ద సభా స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన చేపట్టవలసిన, ఏర్పాట్లుపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ కోవూరు నియోజకవర్గంలోని యల్లాయపాలెం గ్రామంలో పరిధలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద రా,,, కదలిరా... జరగనుందని, నియోజకవర్గం ప్రజలు సభ విజయవంతం చేయాలని అన్నారు. మన జీవితాలు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అందరు కదలి వచ్చి టీడీపీకి మద్దతు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజానాయుడు, నన్నేసాహేబ్, చెముకుల కృష్ణచైతన్య, కొడవలూరు మండల కన్వీనర్ అమరేంద్రరెడ్డి, చెక్క మధన్‌మోహన్, కోడూరు సుధాకర్‌రెడ్డి, కేతు వెంకటరమణారెడ్డి, ఇంతా మల్లారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## విద్యుత్‌చార్జీలపై ప్రజాసేకరణ



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** ఏపీఈఆర్సి రాష్ట్ర విద్యుత్‌సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై ఈనెల 29 నుండి ఫిబ్రవరి 1వరకు విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని డివిజన్లలో నిర్దేశించిన విధంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ ఆదేశించారు. సోమవారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అదికారులతో విజయన్ వీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఠాకూర్‌రామసింగ్, వెంకటరామారెడ్డి, అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపాడు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి22,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024 సంవత్సరానికి సంబంధించి సిటీ నియోజకవర్గ ఓటర్ల లిస్ట్ డ్రాఫ్ట్‌రోల్,రేషనలైజేషన్ వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్‌మర్మత్ సమావేశాన్ని నిర్వహించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు సోమవారం జరిగిన ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజీవ్‌రెడ్డి,బాలశంకర్‌రెడ్డి,హరికృష్ణ,శ్రీధర్,ఎన్నికల విభాగం అధికారలు దేవీకుమారి, నిర్మలానంద బాబా,శ్రీనివాసులు,ధనుంజయరెడ్డి,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో ఎటు చూసినా అంతా రామమయం





**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** అయోధ్యలో బాలరామ ప్రతిష్ట సందర్భంగా కావలి పట్టణంలో ఎటు చూసినా అంతా రామమయం వినిపించింది. సోమవారం ప్రతి ఆలయంలో రామ పూజలు వైభవంగా జరిగాయి. ప్రత్యేకంగా రామాలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. కావలి పట్టణంలోని ఉత్తరంపేట, దక్షిణంపేట రామాలయాలలో, పాతవూరు శంకరమఠంలో, పాతవూరులోని కోదండరామ స్వామి ఆలయంలో, నార్తు జనతాపేటలోని వీరాంజనేయస్వామి ఆలయంలో శ్రీరాముని ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీరామ భక్త బృందంచే, సీతారాముల వేషధారణతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంతా రామమయం పాటలతో హోరెత్తింది. కావలి పట్టణ ట్రంకురోడ్డు శ్రీరాముని కటౌట్లతో నిండిపోయింది. కావలి పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలకు అభిషేకాలు జరిగాయి. ప్రతి ఆలయంలో భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. పట్టణంలో మహిళా మండళ్ళ ఆధ్వర్యంలో తలలకు పాగాలు ధరించి సీతారాముల వేషదారణలతో చేసిన ఊరేగింపు కావలిని ఎంతగానో ఆకట్టుకుంది.

## జలజీవన్ అమలు తీరుపై పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** మండలంలోని పలు పంచాయతీలలో జలజీవన్ మిషన్ అమలు, స్వచ్ఛ భారత్ పనితీరుపై కేంద్ర ఉన్నతాధికారులు సోమవారం పరిశీలించారు. కావలి గ్రామీణ నీటి పారుదల శాఖ డిఇ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ వాష్ నిపుణులు ఎస్.పి.సేతి, డాక్టర్ జైభగవాన్ అధికారుల బృందం పరిశీలించింది. రూరల్ మండలంలోని చలంచర్ల, కొత్తపల్లి, చెన్నాయపాళెం, ఆముదాలదిన్నె గ్రామాలలో ఈ అధికారులు పర్యటించి జలజీవన్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఈ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పైప్‌లైన్లను, కొళాయిలను తనిఖీ చేశారు. నీటి సరఫరాపై స్థానిక ప్రజలతో సమీక్షించారు. భవిష్యత్‌లో నాణ్యమైన నీటిని ప్రతి మారుమూల గ్రామంలో అందించేందుకు జలజీవన్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర అధికారులు సేతి,జైభగవాన్‌లు తెలిపారు.అదే విధంగా స్వచ్ఛ భారత్ అమలుపై పంచాయతీల్లోని ప్రముఖులతో సమీక్షించి ప్రజలను చైతన్యపరిచే విధంగా స్థానిక పరిపాలక సంస్థలు కీలక పాత్ర వహించాలని కోరారు. ఎఇ కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు. .

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సేవలో డిప్యూటి సీఎం



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త** జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని డిప్యూటి సిఎం కె .నారాయణస్వామి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్ధానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,దేవస్ధానం సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి విరుపార్ఘుల గిరికృష్ణా అతిధులను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రం ,కుంకుమ తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు అతిధులకు వేదాశర్వచనం అందించారు.

# రూ 8 కోట్లతో ఆర్‌వై పాళెంలో అభివృద్ధి పనులు



**పొదలకూరు జనవరి 22 ప్రభాతవార్త** మండలంలోని ఆర్‌వైపాళెం గ్రామంలో 8కోట్లా 45 లక్షల రూపాయాలు వ్యవయంతో నేర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం ప్రారంభోత్సవాలు చేశారు.ఆర్‌వైపాలెం గ్రామంలో 43లక్షల రూపాయాలు 60 వేల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం మంత్రి కాకాణి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు 20 లక్షలా 80 వేల ఖర్చుతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనం కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.అలాగే మండలంలో ఏగ్రామాన్ని అయినా గ్రామ అవసరాలను గుర్తించి కోట్ల రూపాయాలు వ్యయాన్ని వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్ధాపనలు చేసి నిధులు మంజూరు చేయించినేడు వాటి ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టేందరు అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇదే గ్రామంలో 20 లక్షల రూపాయాలు ఖర్చుతో సిసిరోడ్డు,డ్రైనేజిలు ప్రారంభించామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంలోకోట్ల రూపాయాలు ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని అన్నారు.వీటితోపాటు ఈగ్రామంలోనే అంతకు మించిన ఖర్చుతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ప్రతి నెల ఏదోఒక పథకంతో పేదల ఇంట సంక్షేమపథకం వారి గడప తొక్కుతుందని దీనితో పేదరికంలోవున్న ప్రజలు సంతోషంతో ఉన్నారని గ్రామాలలో పర్యటిస్తుంటే అది తేటతెల్లమౌతుందని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి అధికార ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణలో మార్మోగిన సింహపురి





**నెల్లూరు,జనవరి22 ప్రభాతవార్త-విద్య** జైశ్రీరామ్.. జై శ్రీరామ్ నామస్మరణలతో సింహపురి మారు మోగింది... నగరంలోని అనేక ఆలయాల్లో శ్రీ రామ, సీతా,లక్ష్మణ విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరి కొందరు అయోధ్యలో జరుగుతున్న శ్రీ రామ మందిర ప్రారంబోత్సవ వేడుకలను సొంత నిధులతో పెద్ద తెరలపై భక్తులు ప్రత్యక్ష్యంగా వీక్షించే ఏర్పాట్లు చేయగా మరికొందరు ఆయా కార్యక్రమాలను వీక్షించేందుకు వచ్చే భక్తులు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. మరి కొందంరు భక్తులు బృందాలుగా ఏర్పడి నగరంలో శ్రీరామ జెండాలను ధరించి భారీ ర్యాలీలను నిర్వహించి నినాధాలు చేశారు. వీరి ర్యాలీలతో సింహపురి పూర్తిగా కాషాయ వర్ణంగా మారిపోంది. వివరాల్లోకి వెళితే.. అయోదలో రామ మందిర నిర్మాణ ప్రారంబోత్సవం, బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నగరంలో ఈ కార్యక్రామలను అనేక మంది భక్తులు, పుర ప్రముఖులు, హింధూవాదులు, హిందూ మత ప్రబోదకులు అట్టహాసంగా నిర వ్యహించారు. నగరంలోని ప్రధాన ఆలయాలైన, రంగనాధస్వామి ఆలయం, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, వేదాయపాలెం శ్రీరామ ఆలయం, దర్గామిట్ట శబరి శ్రీరామక్షేత్రం, సంతపేట ఆంజనేయస్వామి ఆలయం, గాంధీబొమ్మ సెంటర్‌లోని అభయ ఆంజనేయసా వ్మి ఆలయం తదితర దేవాలయాల్లో ఆలయన నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతా రాముల ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగేవేదాయపాలెం, నిప్పోసెంటర్, మోర్ మార్కెట్ సెంటర్‌లలో అయోధ్య రామ మందిర ప్రారంబోత్సవ ఏర్పాట్లను ప్రజలు ప్రత్యంగా వీక్షించేందుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటుచేసి ప్రజలు చూసే వీలును కల్పించారు. అనంతరం వందల మంది భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాలను చేపట్టారు. భారీ ర్యాలీలను చేపట్టి జై శ్రీరాం నినాధాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సుమారు 500 సంవత్సరాల తరువాత రామ మందిరాన్ని పునర్నిర్మించుకుని విగ్రహ ప్రతిష్ట ను చేపట్టడం గర్వకారణమన్నారు. మన తరంలో ఇంతటి మహత్తర భాగ్యాన్ని కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆ శ్రీరాముని ఆశీస్సులతో అందరూ సుబిక్షంగా ఉండాలని వారు కోరారు.

## జిల్లాలో మొత్తం 1,90,8498 ఓటర్లు.. పురుషులు 93,5195.. మహిళలు 97,3089



**నెల్లూరు అర్బన్,జనవరి22,ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024లో భాగంగా జిల్లాలోని 8శాసనసభ నియోజకవర్గాల తుది ఫోటో ఓటర్ల జాబితాను కలెక్టర్ హరినారాయణన్ విడుదల చేశారు.సోమవారం నుండి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024పై సమావేశం నిర్వహించారు.ఈ నెల 22వ తేదీ నాటికి రూపొందించిన తుది ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో కలెక్టర్ విడుదల చేశారు.ఈ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 2317పోలింగ్ కేంద్రాల పరిధిలో 1908498మంది ఓటర్లు జిబితాలో నమోదైయ్యారు.వీరిలో 935195మంది పురుషులు,973089 మంది మహిళలు, ఇతరులు 214మంది ఉన్నారు.నియోజకవర్గాల వారీగా సాధారణ ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి.కందుకూరులో 226646మంది,కావలిలో 234119,ఆత్మకూరులో 212860,కోవూరులో 234119,ఆత్మకూరులో212860,నెల్లూరు సిటీలో 237622,నెల్లూరు రూరల్ 267671,సర్వేపల్లి229102,ఉదయగిరి 238555,ఓటర్లు జాబితాలో నమోదూ ఉన్నారు.జిల్లాలో 8నియోజకవర్గాల్లో పరిధిలో 222ఎన్ఆఇ ఓటర్లు ఉండగా 590మంది సర్వీసు ఓటర్లు,24765మంది పిడబ్ల్యూడి ఓటర్లు ఉన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో లవన్న,ట్రైనీ కలెక్టర్‌సంజనా సింహ,రాజకీయపార్టీల ప్రతినిధులు,వైకాపా నుండి మురళీధర్‌రెడ్డిరటిడిపి నుండి రసూల్,ఉచ్చి భువనేశరప్రసాద్,బిజెపి నుండి శ్రీనివాసులు,కాంగ్రెస్ నుండి బాలసుధాకర్,బిఎస్పీ నుండి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల భద్రతలో సాయుధ బలగాలదే ప్రధాన భూమిక





**నెల్లూరు క్రైమ్, జనవరి 22, ప్రభాతవార్త** రాబోయే ఎన్నికల నిమిత్తం శారీరకంగా దృడంగా, మానసికంగా చురుకుగా ఉండి ఎటువంటి అవరోధాలనైనా సమర్ధవంతంగా అధిగమించే విధంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని, ఎన్నికల్లో సాయుధ బలగాలదే ప్రధాన భూమికని పేర్కొన్నారు. సాయుధ బలగాల వార్షిక సమీకరణను పోలీసు కవాతు మైదానంలో సోమవారం ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పలు కీలక సేవలు అందించే సంక్లిష్ట విభాగమే జిల్లా సాయుధ దళమని అన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందని వివరించారు. మొబలైజేషన్ కార్యక్రమంలో వృత్తిపరమైన నైపుణ్యాలు, మెలుకువలు, ఇన్/అవుట్ డోర్ క్లాస్‌లు, సర్వీసు రూరల్స్ విషయాలను ఆనందంగా సహోద్యోగులతో కలిసి విజయవంతంగా రిఫ్రెష్ ట్రైనింగ్ ముగించాలని సూచించారు. అత్యాధునిక ఆయుధాల నిర్వహణ, ఉపయోగంతో పాటు ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వీవీఐపీ ఎస్కార్ట్స్, బందోబస్తు మొదలగు అన్ని అంశాల గురించి పూర్తి అవగాహన పొందాలని కొత్త సిబ్బందికి సూచించారు. ఉద్యోగ విరామంలో దొరికే సమయాన్ని కుటుంబంతో గడుపుతూ, పిల్లల క్రమశిక్షణ, వారి విద్యాభ్యాంస, పురోగతి తదితర అంశాలపై దృష్టి సారించాలని కోరారు. అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలనకు కాలం చెల్లింది



**వెంకటాచలం జనవరి 22 ప్రభాతవార్త** రాష్ట్రంలో జరుగుతున్న అవనీతి పాలనకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.మండల పరిదిలోని గుడ్లూరువారిపాళెంలో సోమవారం వైసిపి నేత ఈపూరు మురళీధర్‌రెడ్డి,సతుకుమాటి సంతోష్ ఆద్వర్యంలో బారీగా మూడు గ్రామాలకు చెందిన ప్రజలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో సోమిరెడ్డి మాట్లడుతూ రాష్ట్రంలో సాగుతున్నఅవనీతి ఆరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని సోమిరెడ్డి తెలిపారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం అన్నారు.ప్రజలకు సమర్ధవంతమైన పరిపాలన కావలంటే చంద్రబాబు నాయదుని ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఉందిన్నారు.అందుకే ప్రజలు యువత తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు రావడం జరుగుతుందన్నారు.ఉచిత పథకాలు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ప్రజలు నుండి రెట్టింపు వసూలు చేస్తుందని ఆరోపించారు.పెరిగిన నిత్యవసర దరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన మైనింగ్,ఇసుక, గ్రావెల్,సహకరించిన అదికారులపై మూల్యం చెల్లించాల్సి ఉంటుందని సోమిరెడ్డి హెచ్చరించారు.రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉన్నాయని సోమిరెడ్డి తెలిపారు.

**వైసిపిలో ప్రజా స్వామ్యం లేదు: శ్రీధర్‌రెడ్డి**

వైసిపిలో శాసన సభ్యులకు తగిన గుర్తింపు లేదని నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు.పార్టీ అదినేత వైఖరి నచ్చనందువలన తాను అదికారం ఉన్నా బయటకు వచ్చి ప్రభుత్వా వైఫల్యాలను ఎండకట్టడం జరిగిందన్నారు.జిల్లాలో 57 శాతం ఓట్లతో అన్ని స్ధానాలు తమ పార్టీ గెలుచుకుంటుందని కోటంరెడ్డి జోస్యం చెప్పారు.పోర్టు నుండి యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. గూడూరు మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్,మాజీ ఎంపిటిసి సభ్యురాలు హేమలత,నాయకులు నాగేంద్ర ప్రసాద్, రాదాకృష్ట నాయడు, పద్మనాబనాయడు కోదండనాయడు,ఈపూరు సుబ్బరెడ్డి,మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయడు, పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, జనవరి 22, ప్రభాతవార్త** శబరి ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి సోమవారం నెల్లూరు వేదాయపాలెం రైల్వే స్టేషన్‌ల నడుమ సోమవారం చోటు చేసుకుంది. మృతుడు సుమారు 40 ఏళ్ల వయస్సు కలిగి బ్లూ రంగు ఫుల్ హ్యాండ్స్ షర్టు, బ్లూ రంగు జీన్స్ ఫ్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం ప్రభుత్వానికి తరలించి రైల్వే ఎస్సై మాలకొండయ్య కేసు దర్యాప్తు చేపట్టారు.

## బెల్టు సాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**తోటపల్లిగూడూరు, జనవరి 22, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండల పరిధిలోని చిన్న చెరుకూరు క్రాస్ రోడ్డు వద్ద టి.రోశయ్య అను వ్యక్తి వద్ద 15 మద్యం సీసాలను సోమవారం స్వాధీనం చేసుకున్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కేసును నమోదు చేశారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఎస్.బాబు సతీష్, కానిస్టేబుల్ వీహెచ్ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి పార్టీకి ప్రజలేముఖ్యం



**కలిగిరి, జనవరి22, ప్రభాతవార్త;**ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు పోతున్న వైసిపి పార్టీకి ప్రజలే పట్టుకొమ్మలని ఉదయగిరి వైసిపి ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా సోమవారం మండల కేంద్రమైన కలిగిరిలో పర్యటించారు.అదికారులు, సచివాలయ శిబ్బంది వాలెంటీర్లు,వైసిపి నాయకులు వెంటరాగా కలిగిరిలో పర్యటించిన మేకపాటి తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ ముందుకు పోతున్నారు.ఓటర్లతో మాట్లాడుతూ జగన్ ప్రజల్ని నమ్ముకున్నారని ప్రజలే రాబోయే 24ఎన్నికల్లో అటు జగన్‌ని ,ఇటు ఉదయగిరి నియోజక వర్గంలో తననూ అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కలిగిరికి వచ్చిన మేకపాటికి మహిళలు అదిక సంక్యలో పాల్గొని హారతులతో స్వాగతం పలికారు.

## ఉదయగిరి ఓటర్ల తుది జాబితా విడుదల



**ఉదయగిరి,జనవరి22,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉదయగిరి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల పోలింగ్ బూత్‌లను పరిశీలించినట్లు తెలిపా రు. ఎన్నికలు జరిగే ప్రతి పోలింగ్ బూత్ నం దు ర్యాంప్,తాగునీటి సదుపాయం ,రన్నింగ్‌వాటర్‌తో కూడిన మరుగుదొడ్లు ఖచ్చితంగా ఉండాలని ప్రధా నోపాధ్యాయులకు సూచించామన్నారు.ఉదయగిరి నియోజకవర్గం2,38,571ఓటర్లు ఉన్నారని,కేంద్ర ఎన్నికల ఆదేశాల మేరకు ఓటర్ల తుది జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శిస్తామన్నారు.2023అక్టోబర్ 23వ తేదీవరకు 2,38,628ఓటర్లు ఉన్నారని,మార్పులు,చేర్పులు తొలగింపుల తర్వాత 2,38,571ఓటర్లు ఉన్నారన్నారు.323పోలింగ్ కేంద్రాలలో 1,18,648మంది పురుషులు,1,20,096మంది స్త్రీలు,13మంది ఇతరులు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉదయగిరి మండల విద్యాశాకాధికారి షేక్.మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలకు తరలిరండి

**ఉదయగిరి,జనవరి22,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఉదయగిరి మండల టిడిపి కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మన భవిష్యత్తు నాయకులు నారా లోకేష్‌బాబు జన్మదినం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనస భ్యు లు బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో నేడు 10గంటలకు జన్మదిన వేడుకలు నిర్వహించబడ తా యని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ జడ్పీ చైర్మన్ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్ పాల్గొం టారన్నారు.ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,సానుభూతిపరులు భారీగా తరళివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కష్టపడి పనిచేసే వాళ్ళని గెలిపించండి

నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కష్టపడి పనిచేసి, ప్రజల అభ్యున్నతికి పాటుపడే పొంగూరు నారాయణని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు సింధూర విజ్ఞప్తిచేశారు. సోమవారం నగరంలోని 47వ డివిజనులోని గర్నివీధి, చిన్నబజార్లలో ఇంటింటికి ప్రచారం, బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమాలను ఆ డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, పొంగూరు సింధూరలు పాల్గొన్నారు. వారు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన అనేక సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి కొళాయిలు, సిమెంట్ రోడ్లను వేసి నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషిచేశాడన్నారు. దానికోసం నగరాభివృద్ధి కోసం రూ.5వేలకోట్లు చేయడం జరిగిందన్నారు. నిరంతరం నారాయణ ఆలోచన ప్రతి పేదవాడు ధనవంతుడు ఎదగాలన్నదే ఆయన సంకల్పమని, దానికితోడు నిద్రహారాలు మాని అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే మంచి మనస్సున వ్యక్తని కొనియాడారు. అలాంటి నాయకుడిని రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటునువేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రామభక్తి చాటిన సిద్దార్ధ స్కూలు విద్యార్థులు

**అల్లూరు, జనవరి 22 ప్రభాతవార్త** అయోధ్యలో బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించే సమయానికి అల్లూరు సిద్దార్ధ స్కూలులో సోమవారం శ్రీరామచంద్రుని విగ్రహానికి విద్యార్థులు, కరస్పాండెంట్ హనుమాచార్యులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ హనుమాచార్యులు మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి భారతీయులు కలలుగంటున్న అయోధ్య రాయాలయం నిర్మాణం, రాముని విగ్రహ ప్రతిష్ట జరగడం దేశానికి శుభసూచికమని తెలిపారు. విద్యార్థులకు రామభక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పూజలో పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు కాకర్ల ఆర్థికసాయం



**వింజమూరు ,జనవరి 22,ప్ర భాత వార్త :** వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు సమీపంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాల యంలో సోమవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ వింజమూరు, కలిగిరిమండలాలకు చెందిన ఉప్పు స్వరాజ్యం, చల్లా చరి త్ర, గాడి సునీతలకు తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వెంకట్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలు వెళ్తున్న నాలుగు బస్సుల్ని అడ్డుకున్న పోలీసులు

**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** అంగన్వాడీల చలో విజయవాడ పిలుపులో భాగంగా వెళ్తున్న అంగన్వాడీల బస్సుల్ని కావలి టోల్‌గేటు వద్ద కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు గౌడ్ పోలీసుల బృందంతో అడ్డుకున్నారు. కావలి రూరల్ స్టేషన్‌కు ఈ నాలుగు బస్సులను తరలించారు. నెల్లూరు, తిరుపతి ప్రాంతాల నుండి విజయవాడకు వెళ్తున్న అంగన్వాడీలు, హెల్పర్లను వెళ్ళనీయకుండా రూరల్ పోలీసులు అడ్డుపడి స్టేషన్‌కు తరలించారు.

## పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించడమే తమ లక్ష్యం



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** జనసేన పార్టీ అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించడమే తమ లక్ష్యమని జనసేన పార్టీ నేతలు తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా జనసేన పార్టీ నేతలు భరించేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం జనసేన పార్టీ నేతలు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన రాయలసీమ జోన్ ఎలక్షన్ కమిటీ సభ్యులు యం.వి.సిద్దు, జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకట శేషయ్య, కావలి పార్టీ గౌరవాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాయలసీమ జోన్ ఎలక్షన్ కమిటీ సభ్యులుగా తనను నియమించడం ఆనందంగా వుందని సిద్దు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్, పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు మనుక్రాంతిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి ఇప్పటి వరకు జనసేన జెండాను భుజాన వేసుకుని ఎన్ని కష్టాలు వచ్చినా సొంత డబ్బులు సైతం లెక్కచేయకుండా జనసేన అభివృద్ధికి పాటు పడ్డానన్నారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, దోపిడీలపై జనసేన పార్టీలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. జనంలోకి జనసేన యువత మేలుకో అనే కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లానన్నారు. 550 రోజులుగా పవనన్న అన్నంబండి పేరుతో పేద ప్రజలకు అన్నదానం చేస్తున్నానన్నారు. రానున్న ఎన్నికలలో జనసేన అభ్యర్థికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసేందుకు సిద్ధంగా వున్నానన్నారు. కొందరు నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం హైకమాండ్ దృష్టిలో పనిచేసే నాయకులపై లేనిపోని అబాండాలు మోపడం మంచిపద్ధతి కాదన్నారు. అలాంటి నాయకులు తమ పద్ధతి మార్చుకుని పార్టీ కోసం పనిచేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి చంటి, విజయ్, రాజేష్, జయరాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని సిపిఎం డిమాండ్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి22,ప్రభాతవార్త** కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 24వ డివిజన్ రూరల్ డెవల ప్మెంట్(ఆర్‌డిటి) కాలనీలో మంచినీటి వసతి,రోడ్ల నిర్మాణాలని చేపట్టాలని ఆర్‌డిటి కాలనీ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి.మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు బత్తల కృష్ణయ్య,మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా ఆర్‌డిటి కాలనీకి ఎటువంటి మౌళిక వసతులు కల్పించకపోవడం చాలా దురదృష్ట కరమని ఆరోపించారు.నగర శివారు ప్రాంతాలకు తరలించిన తర్వాత మౌళిక వసుతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతేనని వివరించారు.సిపిఎంనెల్లూరు రూరల్ కార్యవర్గ సభ్యులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ బోడిగాడితోటలో శ్రీనివాసులు వంటి చిత్తు పేపర్ల ఏరుకుంటూ జీవినం సాగిస్తున్నారు.ఈ సందర్భంగా కార్యదర్శి వర్గసభ్యులు బత్తుల కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్‌డిటి కాలనీకి ఎటువంటి వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు.5సంవత్సరాల నుండి 24వ డివిజన్ ఈ కాలనీలో నివాసముంటున్న పేద ప్రజలకు కనీస వసతులు మంచినీరు,రోడ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని డిమార్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పాటల శ్రీనివాసులు,ఎస్‌కె షాహినా బేగం,24వ డివిజన్ ఆర్ డిటి కాలనీ సిపిఎం శాఖకార్యదర్శి చిన్న రాజా,పార్టీ సభ్యులు,పెంచలయ్య,మణికంఠ,లోకనాథం, వెంకటేశ్వర్లు,అన్నపూర్ణమ్మ,నాంచారమ్మ,పుష్ప ప్రజలకు పాల్గొన్నారు.

## కలువాయిలో అంతారామమయం

**కలువాయి జనవరి 22 ప్రభాతవార్త** జై శ్రీరామ్... జైజై శ్రీరామ్ అంటు నినాదాంతో ప్రతి నోట భక్తి పారవశ్యంతో రామనామస్మరణ చేస్తు టీవిలలో అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట తిలకించి పరవశించారు. ఈ సందర్బంగా కలువాయమ్మ దేవస్థానం ప్రాంగణంలో కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమరసతా సేవా పౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతా రామయం కార్యక్రమానికి గ్రామంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ప్రాంగణంలో సీతారామ లక్ష్మీణ సమేత ఆంజనేయస్వామి ఉత్సమూర్తులను విశేషంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా ధర్మం... మానవ సంబంధాలు సాంప్రదాయాలు తదితర అంశాలపై గ్రామస్తులకు సత్సంగం నిర్వహించారు.వీటితోపాటు వక్తలు అయోధ్య లోబాలరాముడు కొలువుదీరే అపురూపు క్షణాలు అదే విధంగా దశాబ్దాలా కల కళ్ళముందు సాక్షాత్కారం అవుతున్న అంశాలపై మాట్లాడారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. గ్రామంలోని పడమటి వీది ,ముదిరాజుపాలెం,రాజీస్ట్రీట్, నాగిరెడ్డివారి వీధి,వెంకరెడ్డిగారి వీధి,తోపాటు పలు ప్రాంతాలలో స్వామి వారికి వేడుకగా కార్యక్రమాలు నిర్వహించి నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.మోటార్‌బైకులపై శ్రీరామద్వజాలతో జై శ్రీరామ్ అంటు ర్యాలీలు నిర్వహించారు.

## సీతారామ లక్ష్మీణులకు ప్రత్యేపూజలు



**బుచ్చి జనవరి 22 ప్రభాతవార్త** రామజన్మభూమి అయోధ్యలో రామమందిరం నిర్మాణం ప్రారంభం,బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెంలోని గిరిజహాల్ సెంటర్‌లో పెద్దఎత్తున భక్తులు హనుమాన్‌చాలీసా,భజన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గోపూజా కార్యక్రమాలు చేశారు. పెద్దఎత్తున బాణా సంచిన కాల్చారు. ఫైడిమర్రి వెంకటేశ్వర్లు ,మహాలక్ష్మీ,కుమారుడు వెంకట సందీప్ ,వెంకట అమూల్య వార్ల ఇంటి వద్ద నుండి స్వామి వారికి పూలమాలలు,లడ్డు ప్రసాదాం తీసుకొని వచ్చి భక్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రామయ్య విగ్రహ ప్రతిష్టను తిలకించిన భక్తులు



**ఉలవపాడు,జనవరి22,ప్రభాతవార్త** ఆయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్బంగా ఉలవపాడు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో ఎల్‌ఈడి స్క్రీన్‌ద్వారా ఏర్పాటు చేసిన ప్రతిష్టా కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం,సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ఆయోధ్య జన్మ సంపర్క్ అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ ఈవో ప్రసాద్‌పూజ కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద వడపప్పు,పానకం, తీసుకుని వచ్చి భక్తులకు పంపిణీ చేశారు.ఆర్యవైశ్యుల సమాజం ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశాఉ.ఈ కార్యక్రమంలో శ్రీరాముని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబుల పంపిణీ



**ఉలవపాడు,జనవరి22,ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలోని భీమవరం జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్లో ప్రధానో పాధ్యాయుడు బండి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు 30మందికి ఎస్‌ఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి,నాగేశ్వరరావు సోమవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబ్‌లను వినియోగించుకోవాలని కోరారు.వీటి ద్వారా విద్యార్థులు మంచి సబ్జెక్టు నేర్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రసాద్,హోనాక్,మస్తాన్‌వలీ,హేమలత,చిట్టిబాబు,సుబ్బారావు,లలిత,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొనగా ఈ కార్యక్రమం మొత్తాన్ని మేడికొండ భాస్కరరావు పర్యవేక్షించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలి



**సిద్దవరం(రాపూరు),జనవరి18ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజలకు వివిధ పథకాల ద్వారా ప్రజలకు చేస్తున్న లబ్ధిని ప్రజలకు తెలియచెప్పాలని, అధికారులను వెంకటగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడుకోరారు. సోమవారం రాపూరు మండలంలోని తూమాయి,నెల్లేపల్లి గ్రామలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలోఆయన పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను వివరించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ముద్ర లోన్ల ద్వారా పేద,బ డుగు ,బలహీన వర్గాల ప్రజలకు సబ్సీడీతో రుణాలను ఇస్తున్నారని వాటీ ద్వారాలబ్ధీదారులు మేకలు,గొర్రె లు,నాటు కోళ్లు, పందులు పెంచుకొని అభివృద్ధి చెందాలని, అదేవిధంగా మన బారత ప్రధాని నరేంద్ర మోడి దేశంలోని పేద బడుగు,బలహీన వర్గాల మహిళలు కట్టెలు పెట్టి వంట చేసుకుంటున్నందున వల్లవచ్చే పొగ ద్వారా మహిళలు,చిన్నపిల్లలు అనారోగ్య పాలు అవుతున్నరని గుర్తించి వారికి ఉజ్వల యోజన పథకం కింద పొగ రహిత దేశంగా మార్చలన్న సంకల్పంతో మహిళలకు ఉజ్వల యోజన ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌లు, విశ్వకర్మయోజన,కిసాన్ సమ్మాన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక పథకాలతో ప్రజలకు అనేక విధాలుగా లబ్ధి చేకూర్చుతున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాల గూర్చి ప్రజలకు అర్ధమయ్యేలావివరించాల్చిన అవసరం అధికారులపై వుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ప్రజలకు మోడీ క్యాలెండర్‌లు,సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేశారు.తూమాయి గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్ ఆధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలోరాపూరు మండల బిజేపి ఆధ్యక్షుడు దూదల పెంచలయ్య, మహిళా మోర్చా నాయకురాలు కృపావతి,ఇన్‌చార్జ్యంపీడీఓ అప్పాజీ,వైసిపి నాయకుడు గడ్డం వెంకటరమణా రెడ్డి,మండలంలోని వివిధ శాఖల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా శ్రీరామ విగ్రహప్రతిష్టాపన సంభరాలు



**రాపూరు,జనవరి22ప్రభాతవార్త** ఆయోధ్యలోని రామజన్మభూమిలో సోమవారం శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్బంగా రాపూరుమండలంలోని అన్ని రామాలయాలలో విగ్రహ ప్రతిష్టాపన సంభారాలు వేడుకగా నిర్వహించారు. ఇందులో బాగంగాప్రజలు ఉదయం నుండే వారి ఇంటి ముందు రంగుల ముగ్గులు వేసి భక్తి శ్రద్దలతో ఇళ్లలో పూజలు నిర్వహించారు.అలాగే గ్రామాలలో వున్న శ్రీరామ మందిరాలలో ఉదయం నుండి భజన కార్యక్రమాలు,స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనదృశ్యాలు సామూహికంగా వీక్షించడం, అనంతరం మంగళహారతి,తీర్థ ప్రసాదాల వినియోగం నిర్వహించారు.మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం దేవాలయాల ముందు, హిందువులువారి ఇంటి ముందు ప్రత్యేకంగా దీపాలు వెలిగించి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. రాపూరులోని రామాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేడు రాపూరులో డయర్ యువర్ ఆర్టీసి డియం

**రాపూరు,జనవరి22ప్రభాతవార్త** రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్‌తో మంగళవారం డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. మద్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు పాల్గొని సెల్ నెం.9 959225651 కి ఫోన్ చేసి డిపో అభివృద్దికి,మెరుగైనసేవలు అందించేందుకు అవసరమైన తగు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే డిపోలో సమస్యలపై కూడా ప్రయాణికులు తెలపవచ్చని ఆయన చెప్పారు.

## 24వ తేది అంగన్‌వాడీలకు మద్దతుగా రాష్ట బంద్



**రావూరు, జనవరి22ప్ర భాత వార్త** రాష్టంలోని ఒక లక్షా ఐదు వేల మంది అంగన్‌వాడీ మహిళా శ్రామీకులకు మద్దతుగా ఈ నెల 24వ తేది నిర్వహించనున్న రాష్ట బంద్‌ను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ,సిఐ టి యూ నాయకులు సోమవారం పిలుపునిచ్చారు. రాపూరు ఐసిడిఎస్ కార్యలయం వద్ద నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నాలో పాల్గోన్న వారు మాట్లాడుతూ రాష్టంలోని అంగన్‌వాడీలు వారి జీతభత్యాలు,పనిభారాలు వంటి సమస్యలపైగత 42 రోజులుగా న్యాయపరమైన పోరాటం చేస్తూ అందుకు మద్దతుగా కోటి సంతకాలు సేకరించి ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సమర్పించడానికి విజయవాడ వస్తున్న అంగన్‌వాడీలపై పాశశికంగా పోలీసులతో దాడిచేయించడాన్ని ఖండిస్తున్నట్లు సిఐటియూ నాయకుడు శ్రీనివాసులు తెలిపారు.అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి బదులు రాష్ట ప్రభుత్వం వారిపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం అత్యంత నిరం కుశమైనదన్నారు.దీక్షా శిభిరం పై సోమవారం తెల్లవారుజామున శిబిరాన్ని కూల్చివేసి దీక్షలు చేస్తున్న మహిళలను దూరప్రాంతల కు తరలించి,వారి ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా నిర్బందించారన్నారు. దీక్షలలో పాల్గోన్న సుమారు 2 వేల మందిని అరెస్ట్ చేసి వారిని సూదూర ప్రాంతాలైన మచిలీపట్నం,నూజివిడుకు తరలించారన్నారు. లక్ష లాది మంది అంగన్‌వాడీలపైరాష్ట ప్రభుత్వ పాశవిక విధానాలకు నిరసనగా,వారికి సంఫీ బావంగా చేస్తున్న ఈ రాష్ట బంద్‌కు ప్రతి ఒక్కరుమద్దతు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూ నియన్ నాయకులు ప్రమీల,జయసుధ, ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు వున్నారు.

## కోనలో వేడుకగా బాలరాముని ప్రతిష్ట వేడుకలు



**పెంచలకోన(రావూరు), జనవరి 22ప్రభాతవార్త** అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఇందులో బాగంగా స్వామి వారి ఆలయం నందు 108నేతి దీపాలతో, అమ్మవారి అలయం నందు 108 నేతి దీపాలతో,శ్రీ అంజేయ స్వామి వారి ఆలయం వద్ద 108నేతి దీపాలను వెలిగించి, స్వామి ,అమ్మవారు,అంజనేయ స్వామి వారికి పూలాంగి సేవ నిర్వహించా రు.అనంతరం గాలి పాళెం పీఠాదిపతులు శ్రీహరి స్వామి వారిచే భజనా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ వేదపండితలు,అర్చక స్వాములు ఈ కార్యక్రమాలను వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ప్రతి పేదబిడ్డకి నాణ్యమైన విద్య



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి నిరుపేద బిడ్డకి నాణ్యమైన విద్యను అందిస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. సోమవారం నగరంలోని 6వ డివిజనులోని ఉడ్‌హౌస్ సంఘంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతిపేదబిడ్డని విద్యపరంగా ఉన్నతమైన స్థాయిలోకి తీసుకెళతానన్నాడు. ఈ డివిజనులో నివసించేవారందరూ పేదవాళ్ళని, వీరి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే ప్రభుత్వమే ప్రోత్సాహకాలందించాలన్నాడు. ప్రతిఒక్కరు చదువుకుని మంచి స్థితిలో ఉన్నప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందని ఆయన తెలిపాడు. ఆర్థిక స్తోమత లేనందువల్లే ఈ డివిజన్‌లోని పిల్లలు 5,6,7 తరగతుల చదువుల వరకే పరిమితమం అయ్యారన్నాడు. చిన్నకుటుంబాల్లో కష్టపడి చదువుకున్న ఎంతోమంది నేడు మహానగరాల్లో ఉన్నతమైన ఉద్యోగాల్లో ఉన్నారని నారాయణ తెలిపాడు. ఈ డివిజన్ ప్రజల అభివృద్ధికోసం తాను తగుచర్యలు చేపడతానని ఆయన వివరించాడు. గతంలో అంగన్‌వాడీలను ప్రైమరీ పాఠశాలలుగా మార్చారన్నాడు. ఏదిఏమైనా టీడీపీ అధికారంలోకి వస్తానే నేనేంటో మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తానని నారాయణ అన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కొండ ప్రవీణ్, కార్యదర్శి సాయి, రామకృష్ణ, నరహరి, రాజేశ్వరి, బిఎల్‌పి విజయదుర్గ, కవిత పాల్గొన్నారు.

## రామనామ సంకీర్తనలతో ప్రత్యేక పూజలు



**బుచ్చి జనవరి 22 ప్రభాతవార్త** రామజన్మభూమి అయోధ్యలో శ్రీరామ చంద్రుని విగ్రహాప్రాణప్రతిష్ట సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెంలోని పురవీదులలలో కూడలిలో 16వ వార్డులో శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల నాయకులు పెద్దఎత్తున బాణా సంచిని కాల్చి భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో 16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, కావలి వెంకటేశ్వర్లు, వినయ్‌నారాయణ ఆలూరు నాగవేణి, మహిమలూరు శ్రీనివాసులు, జొన్నలగడ్డ రమేష్, ఆకుల వెంకటస్వామి, మహిమలూరు ప్రవీణ్, సందల నాగేశ్వరరావు, పెద్ది సుమంత్, తదితరులున్నారు.

## బోగిరి మణెమ్మకు నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట, జనవరి 22 ప్రభాతవార్త** బోగోలు మాజీ సర్పంచ్ బోగిరి మణెమ్మ మృతి చెందిన వార్తను తెలుసుకున్న కావలి టిడిపి నియోజకవర్గ నేత కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బోగోలు మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు వున్నారు.

## 24న వామపక్షాల బంద్‌ను విజయవంతం చేయండి

**బిట్రగుంట, జనవరి 22 ప్రభాతవార్త** కావలి డివిజన్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లను, సహాయకులను చలో విజయవాడ వెళ్లకుండా వివిధ ప్రాంతాలలో పోలీసులు అరెస్ట్ చేసిన విధానానికి వ్యతిరేకంగా వామపక్షాలు, సిఐటియు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 24న తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరిలు విజ్ఞప్తి చేశారు. ఈ బంద్‌కు అందరు సహకరించాలని వారు కోరారు.

## సైకో జగన్‌రెడ్డి పాలనలో దివ్యాంగుల న్యాయమైన కోర్కెలు తీర్చాలి



**కావలి రూరల్, జనవరి 22 ప్రభాతవార్త** సైకో జగన్‌రెడ్డి పాలనలో దివ్యాంగుల పరిస్థితి అతి దారుణంగా తయారైందని, దివ్యాంగుల న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు డిమాండ్ చేశారు. సోమవారం మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో కావలి డివిజన్‌కు చెందిన 200 దివ్యాంగులతో తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ కావలి గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం ఇవ్వాలని అభ్యర్ధించగా ఆయన సిబ్బంది చేత వినతి పత్రాన్ని తెప్పించుకున్నారు. దీంతో దివ్యాంగులు అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగులంటే అంత చులకనా అని ఆర్డీవో వచ్చి తమ వినతి పత్రాన్ని స్వీకరించే వరకు ఇక్కడ నుండి కదలబోమని బీష్మించుకుని కూర్చున్నారు. దాదాపు గంట తర్వాత ఆర్డీవో శీనానాయక్ వచ్చి వినతి పత్రాన్ని స్వీకరించి మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దీంతో దివ్యాంగులు శాంతించారు. అనంతరం మండవ వెంకట్రావు మాట్లాడుతూ సైకో జగన్‌రెడ్డి పాలనలో దివ్యాంగులకు అన్యాయం జరిగిందన్నారు. దివ్యాంగులు అని చూడకుండా పెన్షన్ తొలగించారని వాటిని వెంటనే పునరుద్దరించాలని కోరారు. దివ్యాంగుల పెన్షన్ పది వేల రూపాయలకు పెంచాలన్నారు. ఇంటిలో ఎంత మంది దివ్యాంగులు వుంటే అందరికి పెన్షన్ ఇవ్వాలన్నారు. కళ్ళు, చేతులు వున్న దివ్యాందులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలన్నారు. దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు షేక్ మాబూబాషా, ఇనాయిత్ హుస్సేన్, వేణు, మాలకొండయ్య, సోమయ్య, రమణయ్య, మాలకొండయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, వెంకయ్య, రామయ్య, రాము, తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ అడ్వంచర్ క్యాంప్‌కు శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న యం.కృష్ణవంశీ విక్రమ సింహపురి యూనివర్శిటీ నుంచి ఎన్ఎస్ఎస్ అడ్వంచర్ క్యాంప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విద్యార్థి యం.కృష్ణవంశీకి బొకెను అందజేసి అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు హిమాచలప్రదేశ్‌లోని ధర్మశాలలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్‌కు తమ కళాశాల విద్యార్థి కృష్ణవంశీ ఎంపిక కావడం సంతోషంగా వుందని తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుండి ఎన్ఎస్ఎస్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని దాని ఫలితంగా యూనివర్శిటీ స్థాయిలో ఎంపికైన 10 మంది విద్యార్థులలో తమ కళాశాల విద్యార్థి వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.రావు, డాక్టర్ రవికాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.వి.సాయితేజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కృష్ణవంశీని అభినందించారు.

## అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

**సైదాపురం, జనవరి 22, ప్రభాతవార్త** మండల పరిధిలోని పాలూరు గ్రామంలో ఉన్న మెయిన్ రోడ్డులో ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తిపాటి శంకరరాజు జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు అయిన కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, శ్రీనివాసులురాజుల ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కుంభాభిషేకం, ప్రాణప్రతిష్ఠ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకుని తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సుమారు 600మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కులగణనకు ప్రజలు సహకరించాలి



**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పేర్కొన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ సచివాలయ పరిధిలో జరుగుతున్న కులగణన కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కులగణన కార్యక్రమం వలన ప్రజల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు కూడా తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. దనికి సంబంధించిన ఎవరు కూడా ఎటువంటి పత్రాలు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## కరసేవకులకు ఘన సన్మానం



**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :** అయోధ్యలో రామ జన్మభూమిలో భవ్యమైన రామమందిరం నిర్మించి జనవరి 22 సోమవారం ప్రాణప్రతిష్ట చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని 1990-92 సంవత్సరాల్లో కరసేవలో పాల్గొన్న కరసేవకులకు సోమవారం కోవూరు మండలం వేగూరులోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో రామమందిర నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో కరసేవకులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విడవలూరు ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, జనార్ధన్‌రెడ్డి, పూడి ప్రసాద్, కరసేవకులు జెట్టి వేణుగోపాల్‌రెడ్డి, దేవరం శ్రీఖర్‌రెడ్డి, గల్లా సుధాకర్, రొండ్ల సుబ్బయ్య, దాసరి సుధాకర్, ప్రసాద్‌లు ఉన్నారు.

## తొలగించినా.. సమ్మె ఆపేది లేదు



**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :** న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తాము నిరసన వ్యక్తం చేస్తుంటే ప్రభుత్వం అది పట్టించుకోకుండా తమను ఉద్యోగం నుంచి తొలగింపుకు రంగం సిద్ధం చేసినా నిరసన కార్యక్రమాన్ని ఆపేది లేదని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నేతలు సుజాతమ్మ, విజయమ్మ,లు తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన దీక్షలు సోమవారం 43వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కార్యకర్తలను, ఆయాలను బెదిరిస్తున్నారని, విధుల్లో చేరాలని గట్టిగా మందలిస్తున్నారని , ఇది మంచి పద్దతి కాదన్నారు. తాము తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన చేస్తున్నామే తప్ప గొంతెమ్మ కోరికలు ఏమీ కోరలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి తమ కోర్కెలు పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**పడుగుపాడు(కోవూరు) జనవరి 22ప్రభాతవార్త :** దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వృద్ధులు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపవద్దని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు సచివాలయం -1 పరిధిలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, వైద్యుల సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## కోలాటం మహిళలకు సన్మానం



**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :** స్థానిక కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం అయోధ్య రామమందిర బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు చేపట్టిన కోలాట కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి మహిళామణులను ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, రుత్వికులు శ్రీకాంతాచార్యులు, శేఖర్‌స్వామి, రాఘవాచార్యులు, జయప్రకాష్ స్వామి, గాదిరాజు సుధాకర్, మెంటా రమేష్‌బాబు, పి. సుబ్బారావు, జి. చక్రవర్తి, మొలకల శ్రీనివాసులురెడ్డి, ఉన్నారు.

## ఆకట్టుకున్న జై శ్రీరామ్ ర్యాలీ

**వేగూరు (కోవూరు) జనవరి 22ప్రభాతవార్త :** .అయోధ్యలో రామ జన్మభూమిలో భవ్యమైన రామమందిరం నిర్మించి జనవరి 22 సోమవారం ప్రాణప్రతిష్ట చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ, లక్ష్మణ, హనుమత్ సమేతంగా చిన్నారులకు వేషాలు వేసి వేగూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ వీరు చేసిన నినాదాలు గ్రామంలో దద్దరిల్లాయి. ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

## నేడు టీడీపీ కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుక

**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఉదయం 10గంటలకి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకనుఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టాభిరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ వేడుకకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు వేలాదిగా పాల్గొని విజయవంతంచేయాలని ఆయన ఆ ప్రకటనలో పిలుపునిచ్చాడు.

## అష్టదిగ్బంధనం చేయనున్న అంగన్వాడీలు



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ, జగన్ ప్రభుత్వాన్ని అంగన్వాడీలు అష్టదిగ్బంధనం చేయడం తధ్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్ హెచ్చరించాడు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సాబిర్‌ఖాన్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు మునుపు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వారిని పోలీసులతో చేత చిత్రహింసలకు గురిచేస్తున్నాడని ఆరోపించాడు. 14రోజులుగా అంగన్వాడీలు తమ హక్కులకోసం పోరాటాలు చేస్తుంటే, ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వారిని అడ్డుకోవడం దారుణమన్నాడు. గతంలో రూ.4వేలు ఉన్న అంగన్వాడీల వేతనాలని రూ.10వేలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నాడు. సీఎం ఇంటి ముట్టడికి వినతిపత్రం ఇస్తే, దానిని అడ్డుకోవడానికి ఈ సైకో జగన్ వారిపైకి పోలీసులను ఉసిగొల్పుతున్నాడని విమర్శించాడు. పోరాటాన్ని అడ్డుకునేందుకు ట్రావెల్స్ నడిపేవారికి అంగన్వాడీలకు బండ్లు పెట్టవద్దని పోలీసులతో నోటీసులు జారీచేయించిన ధౌర్భాగ్యపు సీఎం ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగనేనని మండిపడ్డాడు. అంగన్వాడీలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, చంద్రబాబు రానున్న ఎన్నికల్లో విజయం సాధించి సీఎం హోదాలో అంగన్వాడీలన ఆదుకుంటాడని సాబిర్ చెప్పాడు. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్, అబ్దుల్‌రసూల్, దేవరకొండ ప్రసాద్, పఠాన్ ఇమ్రాన్, సుబ్రమణ్యం, రాము, నాగరాజు, దుర్గంపాటి పద్మజ, నెల్లూరు బుజ్జమ్మ, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## శీనుబ్రతుకుని చిదిమేసిన జగన్



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అధికారం కోసం ఒక నిరుపేద దళితుడు అనికూడా చూడకుండా కోడికత్తి డ్రామాతో శీను బ్రతుకుని చిదిమేశాడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ధ్వజమెత్తారు. సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భూలక్ష్మి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమయం దగ్గరపడుతున్న తరుణంలో దళితుల మీద ప్రేమ ఎంతోఉన్నట్లు నటిస్తూ జగన్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటివరకు డాక్టర్ సుధాకర్, నాగమ్మ లాంటి ఎంతోమంది మహిళలపై అత్యాచారాలు చేసి చంపినా, హత్యలు చేసి డోర్‌డెలివరీలు చేసినా పట్టించుకోని జగన్ ఇంకా దళిత సమాజం నిన్ను నమ్మేపరిస్థితిలో లేరన్నారు. దళితుల కార్పొరేషన్ నిధులను సైతం దారిమళ్ళించి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న నీకు ఈసారి ఓటుతో నీకు తగిన గుణపాఠం చెప్పేందుకు దళితులంతా సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ విచారణకు డిమాండ్‌చేసి ఆ తరువాత వద్దనడంలో ఆంతర్యం ఏమిటని పనబాక ప్రశ్నించారు. వివేకా హత్యకేసును తనచెల్లెలిపై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. నాలుగేళ్లపాటు దళితుల గురించి పట్టించుకోని జగన్‌కి ఎన్నికలు దగ్గరపడడంతో వారిపై పుట్టుకొచ్చిందని ఆమె ఎద్దేవా చేసింది. దళితులపై నిజంగా జగన్‌కి ప్రేమ ఉంటే తక్షణమే శీను ఎలాంటి నేరం చేయలేదని నిరూపించి, అతనిని జైలునుంచి విడిపించాలన్నారు. అలాగే చనిపోయిన సుధాకర్, డ్రైవర్ కుటుంబాలకి తక్షణమే న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొమారి విజయమ్మ, బివి లక్ష్మి, అధికార ప్రతినిధి దుర్గంపాటి పద్మజ, మంగమ్మ, శ్రీదేవి, ప్రమీలమ్మ, బుజ్జమ్మ, గౌస్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో బాలరాముడి ప్రాణప్రతిష్ట ప్రత్యక్షప్రసారం

**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** అయోధ్యలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లాశాఖలో ప్రత్యక్షప్రసార వీక్షణను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఆర్ స్పాస్టిక్ సెంటర్‌లోని మానసిక వికలాంగులకు రాముడి వృత్తాంతాన్ని, ఆధ్యాత్మికం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మస్తానయ్యలు రాముడు చిత్రపటానికి పూలమాలలు వేసి, స్పాస్టిక్ సెంటర్లోని పిల్లలకు ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దఎత్తున ప్రసాదాల వితరణ



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త** రామజన్మభూమి అయిన అయోధ్యలో బాలరాముని విగ్రహా ప్రాణప్రతిష్ట పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని క్రిష్ణాదియేటర్ సెంటర్, చెన్నూరురోడ్డులోని బాలాజి మణికంఠ శారీస్ నందు శ్రీరామచంద్రుల వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధికారప్రతినిధి గంజం. పెంచలప్రసాద్ మాట్లాడుతు 5 వందల సంవత్సరాల హిందూవుల కల పలించిందని హర్షం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాం, బాలరాముని ప్రాణప్రతిష్ట చూడడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని ఆయన అభివర్ణిం చారు. బిజెపి సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, గాదంశెట్టి సురేష్, మాదవ్, రామభక్తులు పాల్గోన్నారు.

## వారాహి ప్రచార కమిటీలో ఆలా శ్రీనాధ్

**కావలి రూరల్, జనవరి 22 ప్రభాతవార్త** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారాహి యాత్ర ప్రచారంలో రాయలసీమ జోన్-1 వారాహి కమిటీలో కావలి పట్టణ జనసేన నాయకులు, కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్‌కు స్థానం కల్పించారు. జనసేన పార్టీ మంగళగిరి పార్టీ కార్యాలయంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ వారాహ కమిటీలో నియమితులైన వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీనాధ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, న న్ను నియమించేందుకు కృషి చేసిన కావలి నియో జకవర్గ ఇన్‌చార్జ్ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్‌కు, మా అన్న కొట్టె వెంకటేశ్వర్లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. వారాహి ప్రచార కమిటీలో స్థానం లభించిందిన ఆలా శ్రీనాధ్‌ను పలువురు అభినందించారు.



## రాములోరి ఊరేగింపులో పాల్గొన్న మేకపాటి



**కలిగిరి, జనవరి22, ప్రభాతవార్త:**.అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని కలిగిరిలో శ్రీ సీతా లక్ష్మణ సమేత రాములవారి ఉరేగింపు సోమవారం కలిగిరిలో నిర్విహించడం జరిగింది. ఆలయ ఆగమ పండితులు సత్యం సారద్యంలో జరిగిన ఈవేడుకులకు పురప్రజలు, బక్తులు, నాయకులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామ ఉత్సోహం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి బక్తులు పెద్ద సంక్యలో పాల్గొన్నారు. ఆక్రమంలో కలిగిరికి వచ్చిన వైసిపి ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపారెగ్గి ఆయన తనయుడు గ్రామ ఉత్సోహంలో పాల్గొని స్వామి పల్లకిని మోసేకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తర కాల్వనీటిని కలిగిరి, కొండాపురం, ఏయస్‌పేట మండలాలకు నీటిని విడుదలు చేశారు. ఈసందర్భంగా రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ పట్టెడు అన్నం పెట్టేరైతుకష్టం తెలిసిన ప్రబుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. రైతులు సాగునీటికోసం పడుతున్న కష్టాన్ని తెలుసుకొని ముఖ్యమంత్రిదగ్గర మాట్లాడి ఒప్పించి ఈనాడు రైతులకోసం సోమశిలప్రాజెక్టులో ఎక్కువగా నీరులేకున్నాఅ న్నదాతకోసం నీటిని విడుదలచయించడం జరిగిందన్నారు.

# కొండబిట్రగుంటలో కోలాహలంగా అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు



**బిట్రగుంట, జనవరి 22 ప్రభాతవార్త** కొండబిట్ర గుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రస్వామి దేవస్థానంలో సోమవారం అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ చంద్రుని చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగిస్తూ చిన్నారులతో కోలాట ప్రదర్శన నిర్వహించారు. బాణాసంచా, బాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించిన అనంతరం దేవస్థానంలో అన్నదానం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఏర్పాట్లు.. కోలాటం



**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యం లో అభిషేక పూజలను సాంప్రదా య బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయో ధ్య బాలరా ముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా జై శ్రీరామ అనే పేర్లను దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆర్యవైశ్య మ హిళా మణులచే చేపట్టిన కోలాటం కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీరా మునికి సంబంధించిన పాటలకు లయబద్ధంగా వారు కోలాటం చేపట్టి భక్తులను ఎంతగానో ఆకర్షింప జేశారు. వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు భారీ స్క్రీన్‌లో అయోధ్య రామమందిరం లైవ్ కార్యక్రమాన్ని కొనసాగించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, బీజేపీకి చెందిన నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల తొలగింపునకు రంగం సిద్ధం



**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :**కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గత 43 రోజులుగా తమ న్యా యమైన కోర్కెల కోసం అంగన్‌వాడీలు ధర్నా చేస్తున్న విషయం విధితమే. ఈ ధర్నా కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికే వారికి షోకాజ్ నోటీసులు కూడా జారీచేసింది. ఈ నేపథ్యంలో సోమవారం కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు మండలాలకు సంబంధించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలను తొలగింపు చేసేందుకు సోమవారం ప్రాజెక్టు కార్యాలయంలో ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి పర్యవేక్షణలో నాలుగు మండలాలకు సంబంధించిన సూపర్‌వైజర్లు జిల్లా ధికారుల ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారు. కొడవలూరు మండలానికి సంబంధించి 74మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 74 మంది ఆ యాలు, 7 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు , కోవూరు మండలానికి సంబంధించి 83 మంది అంగ న్‌వాడీ కార్యకర్తలు, 83మంది ఆయాలు3, విడవలూరు మండలానికి సంబంధించి 73 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు 73 మంది ఆయాలు 2మినీ అంగన్‌వాడీ కార్యకర్తలుబుచ్చి మండలానికి సంబంధించి 75 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 75మంది ఆయాలుమినీ అంగన్‌వాడీ కార్యకర్తలు 3, నోటీసులు పంపేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

# బోగోలు మాజీ సర్పంచ్ మృతి



**బిట్రగుంట, జనవరి 22 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బోగిరి మణెమ్మ(57) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలియగానే కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుం బ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె హ యాంలో పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపించి పలు కార్యక్ర మాలు చేపట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్, సీనియర్ నాయకులు పత్రి అంకులయ్య, టి.రమణయ్యనాయుడు, పోతల ప్రసాద్, జనపాల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమానికి ప్రతిపక్షం వక్రభాష్యాలు



**ఆత్మకూరు, జనవరి22, ప్రభాతవార్త :** సో మవారం విజయీభవ యాత్రలో భాగంగా మండలం అప్పారావుపాళెంలో ఎమె మ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన అప్పారావు పాళెం లో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు పూర్తి చేసుకున్న పలు అభివృద్ధి పనులను , తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నిధులు మంజూరైన ఆలయ నిర్మాణాలకు శంఖుస్థాపన చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి గ్రామ నాయకులు, ప్రజాప్రతిని ధులు , కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ప్రచార రథం మీదుగా సాగినీ యాత్రలో ఎమ్మె ల్యే ప్రజలకు అభివాదం చేస్తూ వచ్చారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తమ ప్రాంతానికి రావడం ఆహ్వానం పలుకు తూ జేజేలు పలికారు. పంచాయతీలోని పడమరచ ఎస్టీ కాలనీలో జడ్పీ నిధులు 10లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న అంతర్గత సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన 39లక్షల రూపాయలతో నిర్మాణమైన సిసిరోడ్డును ప్రారంభించారు. తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఎస్సీ కాలనీలో ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. పేదలకు వైద్యసేవలు అందించేందుకు నిర్మాణం పూర్తి చేసుకున్న వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను , నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. రైతుల అభ్యున్నతికోసం నిర్మాణం పూర్తిచేసుకున్న రైతు భరోసాకేంద్రం, గ్రంథాలయ భవనం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అప్పారావుపాళెంలో పాఠశాలకు సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు కోటిరూపాయలను కేటాయించారని, డిజిటల్ క్లాస్ రూం ఏర్పాటుచేసి విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం జగనన్న శ్రమిస్తున్నారని, ఓటువేసేందుకు వెళ్ళే సమయంలో మీకు సంక్షేమం అం దిందా లేదా , ప్రభుత్వం ద్వారా అందాల్సినవన్నీ అందాయాల లేదా అని ఆలోచించి ఓటు వేయాలన్నారు. అందరి ఆశీర్వాదంతో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పాలన మరింతగా కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు జడ్పీటిసి సభ్యురాలు ప్రసన్నలక్ష్మి, ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సిండికేట్ ఫార్మర్‌సొసైటీ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు రూరల్ వైసిపి కన్వీనర్ సి.హెచ్.జితేంద్రనాథ్‌రెడ్డి, మర్రిపాడు వైసిపి మండల కన్వీనర్ జి.శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మీ డివిజన్‌ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా



**నెల్లూరు జనవరి 22, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే మీ డివిజన్ అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని నలభై డివిజన్ స్థానికులకు తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చాడు. సోమవారం నగరంలోని 40వ డివిజనులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈ డివిజను అన్నిరకాలుగా వెనుకబడి ఉందని, దానిని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధికి కృషి చేస్తానన్నాడు. 2015లో కురిసిన భారీవర్షాలకు ఈ ప్రాంతం నీటమునిగిపోయిందన్నాడు. అప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ యుద్ధప్రాతిపదికన స్వర్ణాల చెరువువద్ద ఉన్న ఎడ్జ్‌ని మూసేశామన్నాడు. పోట్టేపాళెం వైపు తెరవడంతో పెనుప్రమాదం తప్పిందని గుర్తుచేశాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమస్య తలెత్తలేదన్నాడు. ఇప్పుడు ఉన్న బ్రిక్స్‌వాల్ డ్యామేజ్ అయిపోందని, కెనాల్‌లో వాటర్ ఫ్లో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపాడు. అప్పుడు దోమలు కూడా తగ్గుముఖం పడతాయని ఆయన తెలియచేశాడు. రెండుపక్కల కాంక్రీట్‌వాల్ నిర్మిస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, గంగవరం నాని, రాజ్యలక్ష్మి, కృష్ణ, వేము అమ్ములు, చలం సీనయ్య, బిఎల్‌ఏ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# లుంబినీలో సీతారాముల వేషదారణలో చిన్నారులు



**చేజర్ల జనవరి 22 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని బోడిపాడు గ్రామ సమీపంలో వున్న లుంబినీ ప్రవేటు విద్యాలయంలో సోమవారం అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు సీతారాముల వేషదారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీతారామ లక్ష్మణ వేషదారణలో చిన్నారులు ప్రత్యేకక ఆకర్షణగా నిలిచారు. అలాగే పాఠశాలలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్టను తిలరించారు. మండలంలో దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మండలంలోని ఆలయాలన్ని రామనామ సంకీర్తనలతో మారు మ్రోగాయి.

# అంగరంగ వైభవంగా సాగిన శ్రీరాముని ఊరేగింపు యాత్ర



**ఉదయగిరి, జనవరి22, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో అయోధ్య శ్రీ బాలరామ ప్రాణప్రతిష్ట సందర్భంగా ఉదయగిరి పట్టణం రామనామస్మరణతో మారుమోగిపోయింది. ట్యాంక్‌బండ్ వద్ద గల కూడలి రోడ్డు నుండి శ్రీకృష్ణ దేవరాయలు కట్టించిన రామమందిరం గుడివరకు భక్తులు బాణాసంచాలతో, కోలాట నృత్యప్రదర్శనలతో రామనామస్మరణంతో కూడిన డిజె పాటలతో భక్తులు పరవశించిపోయి భక్తులు ఊరేగింపుగా తరలివెళ్లారు. శ్రీరాముల విగ్రహాన్ని ఊరెగింపుగా తరలిస్తూ భక్తుల హారతులందుకుంటూ పూలవర్షంలో తడిసి ముద్దయిన శ్రీరామస్వామి భక్తులకు ప్రసన్నవదనంతో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి ముందుండి కార్యక్రమాన్ని నడిపిస్తూ భక్తజన సందోహాన్ని తరలించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు పాల్గొని శ్రీరాముని ముందు భక్తిపారవశ్యంతో కోలాటాలు చేశారు. ఉదయగిరిసర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు, ఎస్సై కర్ణాటి ఇంద్రసేనారెడ్డి, పోలీస్ సిబ్బంది ఊరేగింపులో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ స్వీట్సు షాప్ యజమాని రాజా, గడ్డం ప్రసాద్, నారాయణరెడ్డి, బాలకృష్ణారెడ్డి ,మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న హుండీ లెక్కింపు



**అనుమసముద్రంపేట, జనవరి22, ప్రభాతవార్త :** మండలంలోని ఏఎస్‌పేట దర్గాలో హుండీ లెక్కింపును సోమవారం పునః ప్రారంభించారు. ఈలెక్కింపులను వక్ఫ్‌బోర్డ్ , రెవెన్యూ , పోలీస్ అధికారుల సమక్షంలో నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 5వ హుండీ లెక్కించగా 17,43,370 రూపాయల నగదు, 1049 గ్రామాల వెండి వచ్చినట్టు దర్గా ఇఒ షేక్ మహ్మద్ హుసేన్ తెలిపారు. శుక్రవారం ప్రారంభించిన లెక్కింపు ఇప్పటివరకు 5హుండీలు పూర్తయ్యాయని మిగిలిన 9 హుండీలు కూడా పూర్తయ్యేవరకు ఈ లెక్కింపు కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో దర్గా సజ్జాదా నషీన్ ఎస్‌జి.ఎన్.హఫీస్‌పాషా, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సూపరిన్టెంట్‌లు షేక్ ఇబ్రహీం, షేక్ గౌస్‌మొహిద్దీన్, నెల్లూరు, ఒంగోలు ఇన్స్పెక్టర్లు షేక్ ఖుదావన్, షేక్‌అహ్మద్‌బాషా, దర్గా ఇఒ2 షేక్ షరీఫ్, విఆర్‌ఒలు మీరావలి, రమణయ్యలు పాల్గొన్నారు. ఏఎస్‌పేట ఎస్ఐ జి.నరేష్ ఆదేశాలతో ఎఎస్ఐ విక్రమ్‌రావ్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రామనామంతో పులకించిన పల్లెలు



**వింజమూరు, జనవరి22, ప్రభాతవార్త :** భారతీయులు ఎంతో కాలంగా ఎదురుచూసిన కల సోమవారానికి అయోధ్యలో రామమందిరం నిర్మాణం బాల రాముడి ప్రతిష్టతో పల్లెలన్ని రామనామంతో పులకించిపోయాయి. ప్రధాని నరేంద్రమోడి చొరవతో అత్యంత వైభవంగా అయోధ్యలో రామాలయం రూపుదిద్దుకుంది. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకొని వింజమూరు మండలంలో అన్ని గ్రామాల్లోని రామాలయాల్లో ఉదయం నుండే శ్రీరామనామ స్మరణతో మారుమ్రోగాయి. ఆయోధ్య నుండి విచ్చన అక్షింతలను స్వామివారి పూజల అనంతరం తలపై చల్లుకున్నారు. శ్రీరామునికి ఇష్టమైన చేమంతులు, పూబంతులతో అలంకరించారు. వింజమూరులోని బిజెపి, విహెచ్‌పిల ఆధ్వర్యంలో పెద్దపెద్ద స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్యలోని బాలరాముడి విగ్రహ ప్రతిష్టోత్సవాన్ని తిలకింపచేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు పులిచర్ల నారాయణరెడ్డి, బిజెపి నాయకులు దేగా మధు, ఆర్‌వి సుబ్బారెడ్డి, సుధీర్, గంగిశెట్టి కిషోర్, కొండా చినప్రసాద్, సత్యం, కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద, బడుగు వర్గాల ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. కావలి పట్టణ డిఎస్పీ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై డివైడర్ల మధ్య వంగవీటి మోహన్‌రంగా విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆ మహనీయుడు మృతి చెంది మూడు దశాబ్దాలు పైన అయినప్పటికీ నేటికీ పేదల గుండెల్లో చిరంజీవిగా రంగా నిలిచిపోయారన్నారు. అంతటి గొప్ప నేత విగ్రహ భూమి పూజకు తాను పాల్గొనడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రంగా కుటుంబ సభ్యులు వంగవీటి నరేంద్ర మరో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పేద,బడుగు, బలహీన వర్గాలకు ఎంతో సేవ చేసిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన్‌రంగా అని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయులు ఏ విధంగా సమస్యలను పరిష్కరించారో అదే విధంగా మోహన్‌రంగా కూడా పరిష్కరించే వారన్నారు. ఎంతోమంది యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాత అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆయన అభిమానులే వున్నారన్నారు. కావలి పట్టణ నడిబొడ్డున దేవరకొండ శ్రీనివాసులు బృందం ఆధ్వర్యంలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకరించడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కావలి నియోకజకవర్గ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, బిజెపి మహిళా నేత పద్మావతి శ్రీదేవి, వంగవీటి మోహన్‌రంగా విగ్రహ కమిటీ సభ్యులు, కాపు నేతలు పాల్గొన్నారు.

# దేశప్రజలు గర్వించేలా అయోధ్య రామ మందిర నిర్మాణం



**నెల్లూరు, జనవరి22 ప్రభాతవార్త-విద్య** యావత్ దేశ ప్రజలు గర్వించేలా అయోధ్యలో శ్రీ రామ మందిర నిర్మాణాన్ని ఏర్పాటుచేయటం జరిగిందని నుడా చైర్మన్, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ పేర్కొన్నారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకుని మంగళవారం స్థానిక అమ్మవారి దేవస్థానంలో హనుమ సమేత శ్రీ రామ,సీత, లక్ష్మణుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్టోన్‌హౌస్‌పేటలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేడ ప్రారంభమైన రామమందిర ఘట్టం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన అంశమని కొనియాడారు. అద్వాని దృఢ సంకల్పాన్ని నేటి ప్రధాని నరేంద్ర మోదీ పటుట వదలకుండా చుక్క రక్తం చిందించకుండా నెరవేర్చ గలిగారన్నారు. సుమారు 500 సంవత్సరాల తరువాత ఇంతటి మహ్వాత్తర భాగ్యం మన తరంలో కలగడం పూర్వ జన్మలో చేసుకున్న సుకృతమన్నారు. అనంతరం సుమారు200 మంది భక్తులు ఆలయంలో శ్రీరాముల వారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీరాం సురేష్, అర్బన్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు బైసాని జ్యోతి ప్రసాద్, మాజీ అధ్యక్షులు పేర్ల సీతారామారావు, వైభవ్ శ్రీనివాసులు, జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ ఓవర్ డ్రాఫ్ట్ రోల్ జాబితా విడుదల చేసిన కమిషనర్ వికాస్‌మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి22, ప్రభాతవార్త** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని సిటీ నియోజకవర్గం-117, ఓటర్ డ్రాఫ్ట్ రోల్ 2024లిస్ట్‌ను కమిషనర్ వికాస్‌మర్మత్ సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితాను ప్రకటించిన అనంరతం కమిషనర్ మాట్లాడుతూ విడుదల చేసిన ఓటర్ల జాబితాను సంబంధిత అన్ని పోలింగ్ స్టేషన్లతోపాటు నెల్లూరునరగపాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచామని తెలిపారు. అన్ని రకాల ఫామ్‌లను క్షుణ్ణంగాపరిశీలించి జాబితాను ధరఖాస్తులు ద్వారా అందుకున్న 92500ఓటర్ల సవరణకు అత్యంత పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. నగరవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల సమావేశంలో సుమారు 92,500ఓటర్ల సవరణలను అత్యంత పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. నగరవ్యాప్తంగా చేపట్టిన ఓటరు అవగాహనా సదస్సులతో 58000 నూతన ఓటర్ల ధరఖాస్తులు అందుకున్నామని, ముగ్గురు ఏ.ఈ.ఆర్.ఓల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులుగా గుర్తించిన వారందరికీ ఓటుహక్కు కల్పించామని తెలిపారు. కుటుంబసభ్యులైన ఓటర్లందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వచ్చేలా జాబితా రూపకల్పనతో జాగ్రత్తలు తీసుకున్నామని కమిషనర్ వెల్లడించారు. ప్రతి మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహిస్తూ ఓటర్ల జాబితా రూపకల్పన ప్రగతిని వివరిస్తూ వచ్చామని, అభ్యంతరాలు స్వీకరించి, ఎప్పటికప్పుడు జాబితాలో సవరణలు చేశామని కమిషన్ స్పష్టం చేశారు. ఓటర్ డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్‌లో ఏ.ఈ.ఆర్.ఓ.లు దేవికుమా రి, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్‌లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నార

# కావలి నియోజకవర్గ తుది ఓటర్లు 2 లక్షల 34 వేల 138



**కావలి, జనవరి 22 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల దృష్ట్యా కావలి నియోజకవర్గ ఓటర్ల ఫైనల్ జాబితాను రూపొందించడం జరిగిందని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కావలి నియోజకవర్గంలో 2 లక్షల 34 వేల 138 మంది ఓటర్లు వున్నారన్నారు. పురుషులు లక్షా 14 వేల 969, మహిళలు లక్షా 19 వేల 141 మంది వున్నారన్నారు. థర్డ్‌జెండర్ కింద 28 మం ది ఓటర్లు వున్నారని తెలిపారు. ఆరేడు నెలలుగా ఎంతో కష్టపడి పని చేసి ఫైనల్ జాబితాను విడుదల చేశామన్నారు. 314 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈ జాబితాను తయారు చేశామన్నారు. డబల్ ఎంట్రీలను తొలగించామన్నారు. చనిపోయిన వారిని తీసివేశామన్నారు. 0 డోర్ నెంబరుతో వున్న ఓటర్లను సవరించా మన్నారు. బిఎల్‌వోలు, రెవెన్యూ ఉద్యోగులు ఎంతో కష్టపడ్డారన్నారు. వారానికి ఒకసారి వివిధ పార్టీల నేతలతో ఓటర్ల జాబితాపై సమీక్షా సమావేశాలు నిర్వహించామన్నారు. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ కాబట్టి ఆన్‌లైన్‌లో ఓటు హక్కు పొందవచ్చునన్నారు. ఈ సమావేశంలో కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ల జాబితా ప్రకటన

**కోవూరు జనవరి 22ప్రభాతవార్త :** కోవూరు నియోజవకర్గానికి సంబంధించి 2024 తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రకటించడం జరిగిందని నుడా వైస్ చైర్మన్, కోవూరు ఈఆర్‌వో బాపిరెడ్డి అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పులు. చేర్పులు ఉంటే వాటిని పక్కాగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువకులు ఇంకా ఎవరైనా ఓటర్లుగా నమోదు చేసుకోకపోతే అటువంటి వారు ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. కుటుంబ సభ్యులందరినీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే జాబితారూపకల్పనలో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ప్రకటించిన నూతన జాబితాను ఓటర్లు కూడా పరిశీలించుకుని వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, వైసీపీ, టీడీపీ, సీపీఎంకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.